17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 22 మే 2024 | పేజీలు 9

# స్ట్రాంగ్ రూముల వద్ద స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌ల నియామకం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, మేజర్ న్యూస్**

సాధారణ ఎన్నికలలో భాగంగా నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద సెక్టార్ అధికారులను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లుగా నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 (సెంట్రల్ యాక్ట్ 2, 1974)లోని సెక్షన్ 21 కింద జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద 24/7 సెక్టార్ అధికారులను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లుగా నియమించామన్నారు. మూడు షిఫ్ట్ లలో ముగ్గురు సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హెచ్ఎన్ఎస్ఎస్ డిఈఈ డబ్ల్యూ. రాఘవేంద్ర రావును,

మిగతా 2లో

# ఆసుపత్రిలో నిధుల గోల్‌మాల్

**ఆ అధికారుల కనుసన్నలలో వ్యవహారం**

## అభివృద్ధి పనుల పేరిట నిధుల దుర్వినియోగం

**వరుస కథనాలతో ఆసుపత్రి గౌరవం మట్టి పాలు**

**అయినా చలనం లేని అధికార యంత్రాంగం**

అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం నిధుల గోల్ మాల్ వ్యవహారం రోజురోజుకు శృతిమించుతోంది. ఇటీవల ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డి ఎం ఈ) రూ.3.48 కోట్ల నిధులను కేటాయించారు. వాటిలో భాగంగా ఆసుపత్రి అభివృద్ధి చేయమని నిధులు కేటాయించగా వాటిలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కేవలం కంటి తుడుపు చర్యలుగా తూతూ మంత్రంగా వ్యవహారాలను నడిపి నిధులు మొత్తం గోల్మాల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**రూ.కోటి 5 లక్షలతో మూడు విభాగాలకు పనులు**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యంత కీలకమైన విభాగాలలో వచ్చిన పెద్ద మొత్తాన్ని ఒక కోటి ఐదు లక్షల క్యాజువాలిటీ, ఏఎంసీ, ఓపి కేంద్రాలకు, మార్చురీకి కేటాయించి పనులు చేసినట్లు అధికార లెక్కలు తేల్చారు. అయితే మార్చురీ విభాగంలో కేవలం పెయింట్ వేసి, ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేసి నిధులను దోచేశారు. ఆ విభాగానికి 23 లక్షల మేర డబ్బులు

03



సమస్యాత్మక గ్రామాలలో

# పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి

**జిల్లా ఎస్పీ గౌతమిశాలి**

**రాప్తాడు, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**కౌంటింగు, ఆతర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోండి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సమస్యాత్మక గ్రామాలలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు. రాప్తాడు, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లను ఎస్పీ ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు, అక్కడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఇంకా ఎవర్నైనా బౌండోవర్ చేయాల్సి ఉంటే త్వరితగతిన పూర్తీ చేయాలని సూచించారు. క్రిటికల్ గ్రామాలను తరుచూ సందర్శించి

మిగతా 3లో

# కార్పొరేట్ బుక్ స్టాల్..!




అనంతపురం ఖాజా నగర్ నారాయణ బ్రాంచ్ లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాలు

"రండి బాబు రండి.. కార్పొరేట్ బుక్ స్టాల్ లో పుస్తకాలు అతి ప్రియం అయిన ధరలకు అమ్మబడును.. రండి.."

అందరికీ ఉచితంగా అందవలసిన విద్య ఏనాడో అంగడి సరుకు అయింది. ప్రైవేట్ దశ నుంచి కార్పొరేట్ గా రూపాంతరం చెందిన తర్వాత పేద దిగువ ఎగువ మధ్యతరగతి విద్యార్థులకు విద్య ఖరీదైన అంశంగా మారిపోయింది. ప్రభుత్వాలు రూపొందించిన విద్యా హక్కు చట్టం సైతం అభాసు పాలవుతున్నా.. నవ్విపోదురు గాక మాకేంటన్న చందంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తుండటం సిగ్గుచేటని విద్యావేత్తలు మేధావులు ఏవగించుకుంటున్నారు. పలు విద్యార్థి సంఘాలు ఫలానా పాఠశాల యాజమాన్యం పుస్తకాలు విక్రయిస్తోందని ఆధారాలతో సహా చూపినా సంబంధిత అధికారులు చేష్టలుడిగి చూస్తుండడం సిగ్గుచేటు.

మిగతా 04

## రూ. 7,500 నుంచి రూ. 23 వేల వరకు వసూల్...

- విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా పుస్తకాలు విక్రయం..
- అన్నీ తెలిసినా ఏమీ చేయని అధికారులు..
- విద్యార్థుల తల్లిదండ్రులకు తప్పని ఆర్థిక భారం...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

కేశవరెడ్డి, భాష్యం, నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థల తో పాటు లక్ష్మి, ప్రసాద్, ఎస్సార్ తదితర ప్రైవేట్ పాఠశాలలు సైతం పుస్తకాలను మార్కెట్ ధరలకు మించి విక్రయిస్తున్నాయి. రూ. 7,500 నుంచి రూ.23 వేలకు పైబడి పుస్తకాల కోసం వ్యయం చేయాల్సి వస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కొనుగోలు చేయాలని విద్యా సంస్థల యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విడతల వారీగా కొనుగోలు చేసే వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్న కనికరించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్య హక్కు చట్టానికి నిలువునా తూట్లు పొడుస్తున్న ఆయా విద్యాసంస్థల యాజమాన్యా లపై విద్యాశాఖ అధికారులు స్పందించని పక్షంలో జిల్లా కలెక్టర్ అయిన స్పందించాలని

పెన్నహోబిలంలో శాస్త్రోక్తంగా

# ధ్వజారోహణ పూజలు



**బ్రహ్మాది దేవతలకు, అష్టదిక్పాలకులకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని త్రయోదశి మంగళవారం ఉదయం ధ్వజారోహణ పూజలను ఆలయ అర్చకులు శాస్త్రోప్తంగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యుల ఆధ్వర్యంలో తొలుత ఆలయములోని ధ్వజస్తంభానికి విశిష్ట పూజలు ఆచరించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల వేడుకలు సకల లోకాలకు తెలిసేలా ఆహ్వానాన్ని పలుకుతూ స్వామివారి గరుడ పతాకాన్ని ధ్వజారోహణం చేశారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు మాట్లాడుతూ

మిగతా 4లో

## హాకీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ పరిశీలించిన అనిల్ కుమార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా హాకీ అసోసియేషన్, రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ వేదికగా నిర్వహిస్తున్న బాలబాలికల సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సందర్శించారు. ఆయనతోపాటు ఆర్డిటి హాకీ కోచ్ చౌడేశ్వర్, జిల్లా అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అక్రమ భాష లు సెషన్ ను సందర్శించి క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడలో వారికి పలు మెలకువలను సూచించారు.

## చోళ సముద్రం గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం..



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి, శైలజ కుమారి ఏడిఏ, ఎఫ్టిసి ఆధ్వర్యంలో గ్రామ రైతులకు ఖరీఫ్ 2024 సీజన్ లో పండించే ప్రధాన పంటలైన వేరుశెనగ, ఆముదం, కంది పంటలలో శాస్త్రీయ, మేలైన యాజమాన్య పద్ధతుల గురించి అనగా మేలైన విత్తన ఎంపిక,విత్తనశుద్ధి సమగ్ర ఎరువుల, సస్యరక్షణ మొదలగు విషయాలను రైతులకు తెలియ చేసారు. తరువాత రైతు భరోసా కేంద్రం లో జరిగే ఖరీఫ్ 2024 రాయితీ వేరుసెనగ రిజిస్ట్రేషన్ గురించి గ్రామ రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏ ఈ ఓ,శైలజ,ప్రసాద్ వి హెచ్ ఏ గంగాద్రి గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎఫ్‌డిపి ప్రోగ్రాం ఆఫీసర్ సుజాత



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎఫ్ డి పి ప్రోగ్రాం ఆఫీసర్ సుజాత ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా రికార్డులు, అటెండెన్స్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా గర్భవతులతో మాట్లాడడం జరిగింది.సిబ్బందితో రక్తహీనత పరీక్షల నిర్వహణ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం నుండి అందుతున్న సేవలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న లోపాలు ఏవైనా ఉంటే సరి చేసుకోవాలని సిబ్బందికి సూచించారు అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు 10 నుంచి 20 దాకా డెలివరీ లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శివశంకర్, సిహెచ్ఓ శోభలత, సూపర్వైజర్లు లీలావతి, పీహెచ్ఎన్ సరోజమ్మ, ఫార్మసిస్ట్ యామిని, స్టాఫ్ నర్స్ స్నేహ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవ కార్యక్రమం మంగళవారం కన్నులపండుగ నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి, గ్రామసర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి తెలిపారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వైశాఖ శుద్ధచతుర్దశి నాడు జరిగే లక్ష్మీనరసింహ జయంతి సందర్భంగా మంగళవారం లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. స్థానిక నరసింహస్వామి ఆలయంలో ఉదయం గణపతిపూజ అష్టోత్రం మూలవిరాట్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 10గంటలకు అమరావతి రాఘవేంద్ర, గురు రాజ్ కుటుంబాలవారు స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. అమరావతి నరసప్ప, పార్వతమ్మ కుటుంబ సభ్యులతో ఉచితఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంకాలం దులోతవస్థలంలో భాగంగా స్వామి విగ్రహంతో గ్రామ పురవిధులగుండా అంగరంగ వైభవంగా అలంకరించిన స్వామి మూలవిరాట్ తో ఊరేగింపు చేశారు. వందలాది మంది భక్తులు కొంగుబంగారంగా కొలిచే లక్ష్మీనరసింహస్వామికి పండ్లు ఫలహారాలు, పూలు సమర్పించి మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూముల వద్ద స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ల నియామకం

» మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డీఈఈ సుభాష్ చంద్రబోస్ ని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు అహుడా డిఈఈ రేవంత్ ను నియమించడం జరిగిందన్నారు. ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్‌గా సెక్టార్ అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. రాళ్ళు, కర్రలు, ఇతర వస్తువులను అక్రమార్కులు అనధికారికంగా వినియోగించకుండా సి.ఆర్.పి.సి సెక్షన్ 133(1)(సి) కింద ఆదేశాలు జారీ చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేం దుకు నిర్మాణ సామాగ్రి అయిన రాళ్ళు, కర్రలు, ఇతర వస్తువులను అక్రమార్కులు అనధికారికంగా వినియోగించకుండా సి.ఆర్.పి.సి సెక్షన్ 133(1)(సి) కింద జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రాళ్ళు, కర్రలు, రాడ్స్, ఇతర వస్తువులు చట్టపరమైన నిర్మాణ పనులకు మాత్రమే ఉపయోగించా లని, ఇది గనులు, భవన యజమానులకు వ్యక్తిగతమైన బాధ్యత అన్నారు. వ్యాపారపరంగా ఎటువంటి వాటికి రాళ్ళు, కర్రలు, ఇతర వస్తువులను తరలించరాదన్నారు. ఎక్కడికైనా వాటిని పంపించినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా అది చట్టపరమైన పనులకు మాత్రమే వినియోగించాలని, అది గనులు, భవన యజమానుల బాధ్యత అన్నారు. పనులు చేసే కార్మికులను కూడా నిర్మాణ పనులకు మాత్రమే తీసుకోవాలని, వారు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా చూడాలన్నారు. పనులకు వచ్చేవారు ఎటువంటి క్రిమినల్ యాక్టివిటీలలో పాల్గొనకూడదని, లా అండ్ ఆర్డర్‌కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చుసుకోవాలన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలో నేర ప్రవృత్తి కలిగిన 8 మంది గూండాలు, మట్కా, జూదం ఆడే వారిని బహిష్కరించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలవేళ ఇతర జిల్లాల నుంచి జిల్లాలోకి ఎవరు గొడవలు చేసేందుకు రావడానికి వీలు లేదని, ఇతర వ్యక్తులు ఎవరూ జిల్లాలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజల్ ను వాహనాలకు మాత్రమే నింపాలని, బాటిళ్లకు, క్యాన్లలో ఎటువంటి పరిస్థితుల్లోనూ పోయరాదని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

## రాయదుర్గంలో ఎన్ఐఏ సోదాలు

**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలోని రాయదుర్గం పట్టణ కేంద్రంలో జాతీయ దర్యాప్తు సంస్థ మంగళవారం సోదాలు నిర్వహించింది. బెంగళూరులో రామేశ్వరం కేఫ్ లో బాంబు పేలుడు సంఘటనకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ పెద్ద ఎత్తున విచారణ చేస్తున్న నేపథ్యంలో జిల్లాలోని రాయదుర్గం కి చెందిన అనుమానిత వ్యక్తి ఇంటిలో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మాజీ ప్రధానోపాధ్యాయుడు నివాసంలో దర్యాప్తు చేపట్టారు. వారి కుమారులు ఇతర సంస్థలతో వారికి సంబంధాలు ఉన్నాయని తెలియడంతో వారి ఇంటిలో మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా సోదాలు నిర్వహించారు. దీంతో జిల్లాలో కలకలం రేగింది. జాతీయ దర్యాప్తు సంస్థ లాంటి సంస్థ జిల్లాలో హెూదాలో నిర్వహించడంపై ఒక్కసారిగా జిల్లా ఉలిక్కిపడింది. జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యారు. గతంలోనూ జిల్లా కేంద్రంతో పాటు కదిరి ఇతర ప్రాంతాలలో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టింది. అయితే రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా వారు విచారణకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చూడముచ్చటగా విలువల బడి వేసవి శిబిరాల నిర్వహణ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న విలువలు బడుల్లో వేసవి శిక్షణ శిబిరాలు చూడముచ్చటగా జరుగుతున్నాయి. మండలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్.కె (సమాజ క్రాంతి చారిటబుల్) ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో నైతిక విలువలు, మహిళలు, పెద్దలపట్ల గౌరవం విద్యనేర్చుకోవాటానికి విద్యార్థులు ప్రోత్సహించడంలో భాగంగా 18 గ్రామాల్లో విలువల బడులను నిర్వహిస్తున్నారు. ఈ విలువల బడిలో చదువుతున్న విద్యార్థులకు కళలు, సాంస్కృతిక, క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి(ఏపీ సిఒఎస్టి) సహకారంతో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ శిబిరాల్లో భాగంగా జూన్ 5న జరిగే ప్రపంచపర్యావరణ దినోత్సవ రోజు విత్తన బంతులను వివిధ ప్రాంతాల్లో వేసేందుకు విద్యార్థులు లక్ష విత్తన బంతులను తయారు చేస్తున్నారు. చూడచక్కగా నిర్వహించబడుతున్న విలువలు బడుల్లో విద్యార్థులు ఆడుతూ పాడుతూ చదువు నేర్పిస్తున్నందున విలువల బడుల్లో విద్యార్థుల సంఖ్య రోజుకి పెరుగుతుంది. ప్రభుత్వ బడుల్లో చదువుకునే పేద విద్యార్థులకోసం ఎస్ కే చారిటబుల్ నిర్వహిస్తున్న విలువలబడుల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి సహకారంతో వేసవి శిక్షణ శిబిరాల ఏర్పాటు చేయడంచాలా అదృష్టమని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## కేజీబీవీ స్టేట్ సెక్రెటరీ మధుసూదన్‌రావును కలిసిన డీఈఓ, ఏపీసి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కేజీబీవీల స్టేట్ సెక్రెటరీ మధుసూదన్ రావు మంగళవారము జిల్లాకు వచ్చారు. సెక్రెటరీ ని డిఈఓ బి.వరలక్ష్మి, ఏపీసి వరప్రసాదరావు వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. మధ్యాహ్నం 12 గంటలకు రాప్తాడు మోడల్ స్కూల్లో జరుగుతున్న రెండో విడత సీబీఎస్ఈ టీచర్ల శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించి, మాట్లాడారు. ఈ శిక్షణ సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉద్బోధించారు.

## పెన్నహెూబిలం బ్రహ్మోత్సవాలకు పురాతన రథం సిద్ధం

### క్షేత్రస్థాయిలో రథం మరమ్మతు పనుల నాణ్యత ప్రమాణాలు పరిశీలన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పురాతన బ్రహ్మరథనాకి మరమ్మత్తు పనులను పూర్తిచేసి సిద్ధం చేశారు. మంగళవారం ఆలయ అధికారి కె. విజయ్ కుమార్, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షణలో గ్రామ పెద్దల సమక్షంలో పురాతన బ్రహ్మరథం పటిష్టతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గతేడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా పురాతన బ్రహ్మరథం ధ్వంశమైన ఘటన భక్తులకు విధితమే. పురాతన రథం స్థానంలో ప్రత్యామ్నాయంగా మరో రథాన్ని ఏర్పాటుచేసిన దేవదాయ శాఖ అధికారులు ఉత్సవాలను పూర్తి చేశారు. ప్రస్తుతం ఉత్సవాలకు పురాతన రథానికి మరమ్మత్తు పనులు చేసి సిద్ధం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆలయ అధికారి రథం పటిష్టతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా భక్తుల సమక్షంలో పురాతన రథాన్ని ముందుకు లాగి చక్రాల పనితీరు, మరమ్మత్తు పనుల నాణ్యత పట్ల వివరాలను ఆర్ అండ్ బి సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. ఆర్ అండ్ బి ఇంజనీరు కు పూర్తి వివరాలు తెలియజేస్తానని, వారు పురాతన రథం పటిష్టతను పరిశీలిస్తే ఉపయుక్తంగా ఉంటుందని, లోపాలు ఏవైనా ఉంటే సరిదిద్దుకునే వెసులుబాటు ఉంటుందని ఆర్ అండ్ బి సిబ్బంది అధికారులకు, భక్తులకు సూచించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు పురాతన రథానికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆర్ అండ్ బి ఇంజనీరు సూచనల మేరకు రథం పటిష్టతకు అవసరమైన చర్యలను చేపడతామని, రథోత్సవం నిర్విఘ్నంగా సాగేందుకు ముందు రోజు వేద పండితుల ఆధ్వర్యంలో హెూమాలు, సంప్రోక్షణ పూజా కార్యక్రమాలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరిపేందుకు అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలతో ముందుకు సాగుతామని ఆలయాధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు.

# సమస్యాత్మక గ్రామాలలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి

మొదటి పేజీ తరువాయి



సమస్యలు ఉత్పన్నం కాకుండా, గ్రామాలలో ప్రశాంత త లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పెట్రోలింగ్ లు, గ్రామసభలు, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కౌంటింగు, ఆ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. రాప్తాడు, ఇటుకలపల్లి సి.ఐ లు మునిస్వామి, నరేంద్రరెడ్డిలు ఆయా పోలీసుస్టేషన్ల తనిఖీల్లో పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పౌర శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయాలలో వేసవి శిక్షణ శిబిరాలు కార్యక్రమం 6వ రోజు అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం వేసవి శిక్షణ శిబిరాలు 6వ రోజు కార్యక్రమంలో ప్రముఖ సుప్రసిద్ధ చిత్రకారుడు కె శ్రీధరన్‌చే చక్కని చిత్రాలను నేర్పించడం అయినది. గణిత శిక్షకుడు ఈశ్వర్ ద్వారా గణితంలో మెలకువలను నేర్పించడమైనది. మరియు గ్రంథాలయము నందు క్యారమ్ బోర్డు ఏర్పాటు చేసి పిల్లలకు వినోదాన్ని కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత, సి రాము, రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

## ఆగిన పైప్ లైన్ పనులను పున:ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తూ ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం రెండవ వార్డ్ బీటి పకిరప్ప కాలనీలో త్రాగునీరు ప్రధాన పైపు (6.ఇంచుల) గత 20 సంవత్సరాలు క్రితం వేయడం జరిగింది. కాల క్రమేనా నాణ్యత తరిగి మురికి కాలువలో వున్నందునా పైప్ లీక్ ద్వారా త్రాగునీరు గత 2 సంవత్సరాలుగా మొరపెట్టుకుంటే మీరు మాపై దయవుంచి మూడు రోజుల క్రితం మున్సిపల్ డిఇ ఆధ్వర్యంలో పైపులైన్ గుంతలు మరియు పైపులు పక్కిరప్ప కాలనీ నందు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మున్సిపల్ సిబ్బంది పైపులు సామాగ్రి తీసుకొని పోవడం జరిగింది. దీనికి గల కారణం ఎంఇ, డిఇలను ఫోను ద్వారా విషయం అడగగా, మీ వార్డ్ కౌన్సిలర్ ఎన్నికల కోడ్ ఉంది కావున పైపు లైన్ వెయ్యొద్దు అని కౌన్సిలర్ చెప్పిందని, ఫోన్ ద్వారా ఎంఇ, డిఇలు తెలిపారు. కానీ మూడు రోజుల క్రితం లేని ఎన్నికల కోడ్ ఈరోజు వచ్చిందా, మాకు సమాధానం చెప్పాలని, వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. గత సంవత్సరాల క్రితం 40 ఇండ్లకు గానూ ఒక దాత ద్వారా 100 మీటర్ల పైపును వేసుకొనుగా వార్డు కౌన్సిలర్ సహకరించక పోగా పైపును తునాత్నుకులు చేయించింది. తద్వారా అనేక మార్లు మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, విన్నవించుగా వారు టెండర్ ద్వారా ఒక కాంట్రాక్టర్కు ఫైల్ ఇవ్వడం జరిగింది. ఈ పనికి కూడా వార్డ్ కౌన్సిలర్ అడ్డుపడుతున్నారు మీరు ప్రజాసేవకులా, ప్రజాప్రతినిధుల సేవకులా అని మీరే తెలుసుకోవాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాలనీ ప్రజలపై దయవుంచి వెంటనే పనులు ప్రారంభించాలని కోరుచున్నామన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు శ్రీకారం చుద్దామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బిటి పకిరప్ప కాలనీ సీనియర్ నాయకులు గడ్డం, వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

# ఆసుపత్రిలో నిధుల "గోల్ మాల్"

మొదటి పేజీ తరువాయి





ఖర్చు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. కేవలం ఆరు ఫ్రీజర్ బాక్స్ లు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్న విషయం జిల్లా మొత్తం తెలుసు, మార్చురీ లోని ఫ్రీజర్ బాక్స్ లో ఉన్న గదిలో టైల్స్ ఊడిపోయి దౌర్భాగ్యంగా మారిన పరిస్థితులు చిత్రంలో చూడవచ్చు. కేవలం పెయింట్ వేసి ఎలక్ట్రికల్ పనులను చేసి రూ.23 లక్షలను దోచిపెట్టినట్లు వాటిలో వీరి వాటాను తీసుకొని మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ఆ ముగ్గురు అధికారులే ప్రధాన కారకులుగా వీరికి వత్తాసు పలికే విధంగా ఇంజనీరింగ్ సెక్షన్ విభాగంకు సంబంధించిన అధికారులు సైతం ఇందులో మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు తెలుస్తోంది. క్యాజువాలిటీ ఏఎంసీ ఓపి కేంద్రానికి సంబంధించి రూ.ఒక కోటి 5 లక్షల నిధులను ఖర్చు చేశారు. అయితే క్యాజువాలిటీలో కేవలం రెండు టేబుల్ లను ఏర్పాటు చేశారు. క్యాజువాలిటీలో కనీసం గాలి కూడా రాని పరిస్థితులు ప్రతిరోజూ చూస్తూనే ఉంటాం. దీనితో పాటుగా కేవలం క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లకు మాత్రమే ఏసీని గతంలో ఎప్పుడో ఏర్పాటు చేశారు. అదేవిధంగా అక్కడ ఎలాంటి అభివృద్ధి పనులను కానీ ఎలాంటి వసతులను కానీ కల్పించకుండా కేవలం తూతూ మంత్రంగా మాత్రమే పనులను చేసేసి నిధులను దోచేశారు.

### డమ్మీ ఏఎంసీ ఏర్పాటు

క్యాజువాలిటీలో ప్రత్యేకంగా రెండు బెడ్లతో కూడిన ఏఎంసీని ఏర్పాటు చేశామని అధికారులు లెక్కలు చెబుతున్నారు. వీటికి సంబంధించి అందులో ఎలాంటి వసతులు లేకుండా రెండు బెడ్లకు కలిపి కేవలం ఒక వెంటిలేటర్ మాత్రమే అందుబాటులో ఉంది. అందులో కూడా ఎలాంటి ఏసీ ని కానీ ఇతర సౌకర్యాలను కానీ కల్పించకుండా కేవలం ఫ్యాన్లతోనే నెట్టుకొస్తున్నారు. వెంటిలేటర్ బెడ్లను రెండు ఏర్పాటు చేశామని లెక్కలు చెప్పి ఒక బెడ్డుకు మాత్రమే వెంటిలేటర్ అందుబాటులో ఉంది. ఇదేమిటని అడిగితే సమాధానం చెప్పేవారు లేరు. క్యాజువాలిటీలోనే ప్రాణాలు విడిచిన ఏఎంసీకి తరలించక ముందే ఇతర ఆసుపత్రులకు వెళ్లిన సంఘటనలు రోజువారి తంతుగా మారింది. వీటికి తోడు ఆయా విభాగాలకు సంబంధించి పూర్తిస్థాయిలో వాటిని ఏర్పాటు చేశామని నిధులను దిగమింగడమే కాకుండా వాటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఇటీవల కాలంలో అత్యంత చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ మిషన్ ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని సూచనలు చేసింది. అయితే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ద్వారా విడుదలైన నిధులను ఓపి కేంద్రానికి కేటాయించామని అధికారులు చెబుతున్నారు. వీటిలో ఏ విభాగానికి సంబంధించిన నిధులను ఏఏ విభాగాలకు ఖర్చు చేశారు అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఆయుష్మాన్ భారత్ నిధులను ఖర్చు చేశారా లేక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన నిధులను కేటాయించారా అనేది ప్రస్తుతం అధికారులు లెక్కలు తేల్చాల్సి ఉంది. ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న ఏ అంశానికి సంబంధించి అయినా నిధులు పూర్తిగా దుర్వినియోగం చేసి ఇష్టానుసారంగా లెక్కలు రాసుకుంటున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినపడుతున్నాయి.

### ఆ ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులే కీలకం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పెద్దదిక్కుగా మారిన ఆ ముగ్గురు అధికారులే ఈ మొత్తం వ్యవహారానికి ప్రధాన సూత్రధారులని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరికి వత్తాసు పలుకుతూ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వారు కూడా వారికి తోడుగా నిలిచారని దీంతో ఈ వ్యవహారం మొత్తం చక్కబెట్టినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. రూ.కోట్ల నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేసి కేవలం తూతూ మంత్రంగా వ్యవహారాలను నడుపుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. రోజువారీగా "సూర్య"నేటిదినపత్రికలో కథనాలను ప్రచురిస్తున్నా కేవలం కంటి తుడుపు చర్యగా చిన్నపాటి పనులను పూర్తిచేసి చేతులు దులుపుకుంటున్నారు. భారీ ఎత్తున నిధులు వస్తున్న నేపథ్యంలో గోల్మాల్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి ఆధ్వర్యంలో ఆర్‌బికే సిబ్బందికి శిక్షణ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో మంగళవారం డిఆర్‌సి (డిస్టిక్ రిసోర్స్ సెంటర్) అనంతపురం నుండి వచ్చిన డిడిఎ మద్దిలేటి, ఎడిఎ శైలజ, ఎఇఓ ప్రసాద్ వారి టీమ్ వారు గుంతకల్లు అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి ఆధ్వర్యంలో ఆర్‌బికె స్టాఫ్ కి మరియు రైతులకు ప్రస్తుత ఖరీఫ్‌లో పాటించవలసిన జాగ్రత్తలను మరియు మెళకువలను తెలియచేశారు. ఈ సారి సరియైన సమయంలో వర్షాలు పడుతున్నందున ఆ వర్షపు నీటిని రైతులు లోతు దుక్కులు దున్నడం ద్వారా వారి పొలంలోనే ఆ నీరు ఇంకి పోయే విధంగా చేసుకోవాలని మరియు ముఖ్యంగా వేరు శనగ, కంది, ఆముదంలలో అధిక దిగుబడిని ఇచ్చే మేలైన రకాల గురించి విత్తన శుద్ధి, కలుపు నివారణ, ఎరువుల వినియోగం, పురుగు మందుల వాడకం, వంటి మొదలగు వాటిపై సమగ్ర శిక్షణను అందించారు.



## ఘనంగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతరత్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ అతిపిన్న వయసులో ప్రధానమంత్రి పదవిని అలంకరించి భారతదేశానికి ఎన్నో సేవలు చేశారని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సోనియా సీన, జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఆయన స్వతంత్ర భారతావనికి అందించిన సేవలను కొనియాడారు. విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న రాజీవ్ గాంధీ పైలెట్ శిక్షణ పొంది 1970లో ఆయన ఇండియన్ ఎయిర్లైన్స్ లో చేరినట్లు చెప్పారు. భారత ప్రభుత్వం 1991లో రాజీవ్ గాంధీకి భారతరత్న పురస్కారం ప్రకటించి నట్లు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని ఉగ్రవాద నిర్మూలన దినముగా జరుపుకుంటున్నట్లు నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాళ్ల ప్రసాద్, ఖాదర్ బాషా, సూహెబ్, సుధాకర్, రవి, దేవరకొండ రమేష్, హేమంత్, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల పరిధిలోని కరకముక్కల గ్రామంలో బి తిమ్మన్న మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు సురేంద్ర మరియు శ్రీనివాసులు వారి కోడలు డాక్టర్ బి చందన మరియు బి స్వప్న ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. స్వగ్రామమైన కరకముక్కల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. నిపుణులైన వైద్యుల్లో సహకారంతో ఇసిజి, 2డి



ఇసిహెచ్ఓ, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరకముక్కల గ్రామస్తులు 200మంది దాకా పాల్గొనడం జరిగింది. వారికి కావాల్సిన టాబ్లెట్లు టానికులు ఉచితంగా అందజేయడం జరిగింది. కొంతమందికి హైదరాబాద్ రెఫరల్ గా తమ పూర్తి సహకారంతో ఆపరేషన్లు చేయిస్తామంటూ హామీ ఇవ్వడం జరిగింది. గ్రామస్తులు అంత తిమ్మన్న కుమారులు ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



### తాగునీటి సరఫరాలో

# ఇబ్బందులు లేకుండా చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** విజయవాడ, వెలగపూడి రాష్ట్ర సచివాల యం నుండి మంగళవారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, లా అండ్ ఆర్డర్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 7 గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. సీపీడబ్ల్యు పథకాల కింద పలు గ్రామాలకు నీటి సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. అవసరమైన చోట అదనపు బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ పివిఎస్ఎన్ మూర్తి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి స్కేటింగ్ లో

# స్వర్ణంతో సత్తా చాటిన చిన్నారి

**గోవాలో జరిగిన పోటీలలో స్వర్ణ పతకం సాధించిన అనంత చిన్నారి**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గోవాలో జరుగుతున్న జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలలో అనంతపురం పాతూరు కు చెందిన చిన్నారి హీనా ఫైజా స్వర్ణ పతకంతో మెరిసింది. గోవా వేదికగా జరుగుతున్న ఆరవ జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలలో ఐదు నుంచి ఏడు సంవత్సరాల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి మొదటి స్థానం తో స్వర్ణ పతకం ను సాధించింది. జిల్లా నుంచి జాతీయస్థాయి క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన చిన్నారిని ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారిణి గతంలోనూ జిల్లా నుంచి జిల్లా, రాష్ట్ర, సౌత్ జోన్, జాతీయ స్థాయి క్రీడా వేదికలలో అత్యంత ప్రతిభను చాటి పతకాల పంటను పండించింది. అతి చిన్న వయస్సులోనే ఉత్తమ క్రీడాకారిణిగా ఎదిగింది. ఆమె అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# విత్తన వేరుశనగ కోసం పేర్లను నమోదు చేసుకోండి

**- మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ ఖరీఫ్ పంటకాలానికి 1800క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం కొరకు బెలుగుప్ప మండలానికి కేటాయించడం జరిగినది. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు 40% సబ్సిడీ పై వేరుశనగ విత్తనాలను అందించడం జరుగుతుంది. ఒక క్వింటాల్ పూర్తి ధర రూ.9,500 లుగా ప్రభుత్వం వారు నిర్ణయించడమైనది. ఇందులో 40% అనగా 3800 సబ్సిడీ పోను రైతు తన వాటాగా రూ.5700లు చెల్లించాలి. ఒక రైతుకి గరిష్టంగా 3 బస్తాలు ఇవ్వడం జరుగుతుంది. మూడు బస్తాలకు గాను రైతులు రూ.5130 చెల్లించాలి. వేరుశనగ విత్తనం కావలసిన రైతులు వారి పేర్లను సంబంధిత గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని ఏవో పృథ్వి సాగర్ తెలపడమైనది. ఈ నెల 24వ తేదీ నుండి ఆ గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ విత్తన పంపిణీ జరుగుతుంది. కావున విత్తనం కావలసిన రైతులు పేర్లను నమోదు చేసుకోండి.





# 48 గంటల్లోగా ఫిర్యాదులను పరిష్కరించాలి

**సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం జిల్లాకు ముగ్గురు పరిశీలకుల నియామకం**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా పోలింగ్ రోజు, తర్వాత వచ్చిన ఫిర్యాదులను 48 గంటల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా ఫిర్యాదులు, కౌంటింగ్ ఏర్పాట్లు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలలో వచ్చిన ఫిర్యాదులను రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసుకుని సరైన ఎండార్స్మెంట్ ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పోలింగ్ రోజు, తర్వాత చాలా ఫిర్యాదులు వచ్చాయని, వెంటనే వాటికి పరిష్కారం ఇవ్వాలన్నారు. ఇందులో పోలీస్ శాఖకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటి పరిష్కారానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక టీం పెట్టాలన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదుకు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని, పోలింగ్ స్టేషన్ల వారీగా ఫిర్యాదులను పరిష్కరించి వాటిని క్లోజ్ చేయాలన్నారు.

**కౌంటింగ్ కోసం జిల్లాకు ముగ్గురు పరిశీలకుల నియామకం :**

సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం ఎన్నికల కమీషన్ జిల్లాకు ముగ్గురు పరిశీలకులను నియామకం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతపురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా మనీష్ సింగ్ ఉరవకొండ, కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా సి.అజయ్ నాథ్ ఝ రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి అజయ్ కుమార్ ను కౌంటింగ్ అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో నేర ప్రవృత్తి కలిగిన 8 మంది గూండాలు, మట్కా, జూదం ఆడే వారిని బహిష్కరించడం జరిగిందన్నారు. ఆయా నియోజకవర్గంలో ఇబ్బందులు పెట్టే వారిని గుర్తించి వారికోసం షాడో పార్టీ పెట్టాలన్నారు. ఎగ్జిట్ పోల్స్ విడుదలైన తర్వాత, కౌంటింగ్ ప్రక్రియ తర్వాత గొడవలు జరిగే అవకాశం ఉందని, లా అండ్ ఆర్డర్ సమస్య చాలా సున్నితమైనదన్నారు. ఇబ్బందులు పెట్టేవారు ఎవరితో మాట్లాడుతున్నారు, ఏం మాట్లాడుతున్నారు, ఏం చేయబోతున్నారు అనే విషయాన్ని ముందుగానే గుర్తించాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎక్కడా గొడవలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో బైండోవర్ చేసిన వారి జాబితా చూసుకుని ప్రస్తుత ఎన్నికల్లో జాబితాన్ని పోల్చి చూసి ఎవరైనా మిస్ అయి ఉంటే వారిని గుర్తించాలన్నారు. ఈ విషయమై సంబంధిత ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో సమావేశం నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో పోలీసులు గట్టిగా కేసులు నమోదు చేయడం జరిగిందని, ఎన్నికల రోజు తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించరు అన్నది తప్పు చేసిన వారికి వారందరికీ తెలియాలన్నారు. సెక్షన్ 133(1)(సి) కింద రాళ్లు, కర్రలు, రాడ్స్, ఇతర వస్తువులు చట్టపరమైన నిర్మాణ పనులకు మాత్రమే ఉపయోగించాలని, ఇది గనులు, భవన యజమానులకు వ్యక్తిగతమైన బాధ్యత అని, వాటిని ఇతరులు ఎవరూ వాడకుండా ఉండాలన్నారు. ఈ విషయమై మైన్స్ డిడి క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఇందులో నాణ్యత ఉండాలన్నారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, అధికారులంతా విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. రిటర్నింగ్ అధికారులు రోజుకు రెండుసార్లు జేఎన్టీయూలోని స్ట్రాంగ్ రూములను పరిశీలించి రిపోర్టులను అందించాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద 4 దిక్కులు కనిపించే విధంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్ రెడ్డి, జి.వెంకటేష్, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, ఈఆర్ఓ శిరీష, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, నోడల్ అధికారులు ఉమామహేశ్వరమ్మ, వీర్రాజు, భాస్కర్, నాగయ్య, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ బుక్ స్టాల్...

▸▸ మొదటి పేజీ తరువాయి

కోరుతున్నారు.

**పుస్తకాల విక్రయం విద్యా హక్కు చట్టానికి విరుద్ధం..**
**ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి..**



కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల విక్రయం విద్య హక్కు చట్టానికి పూర్తి విరుద్ధం. చట్టానికి వ్యతిరేకంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుస్తకాలు విక్రయిస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే పత్రిక ప్రకటనలకు పరిమితం కాకుండా పుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని పృథ్వి డిమాండ్ చేశారు.

**ఎన్నికల కోడ్ పేరిట తప్పించుకుంటున్న అధికారులు..**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్..**



2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యా మాఫియా విద్యార్థుల తల్లిదండ్రులపై పుస్తకాల పేరిట ఆర్థిక భారం మోపుతున్న విద్యాశాఖ అధికారులకు పట్టడం లేదు. ఆయా విద్యాసంస్థలు తమ సంస్థల పేరిట పుస్తకాలను ముద్రిస్తూ యదేచ్ఛగా విక్రయిస్తున్న ఆధారాలు ఉన్న డిఇఓ, డిప్యూటీ డిఇఓ లు కనీసం స్పందించడం లేదు. ఎన్నికల కోడ్ చెబుతూ కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపారాలకు పరోక్షంగా సహకరిస్తున్నారని పరమేష్ ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### పెన్నహొబిలంలో శాస్త్రోక్తంగా

# ధ్వజారోహణ పూజలు

▸▸ మొదటి పేజీ తరువాయి

పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరగాలని ఆకాంక్షిస్తూ గరుక్మంతుని ద్వారా బ్రహ్మాది దేవతలకు, అష్టదిక్పాలకులకు ఆహ్వానం పలకడం ప్రతి ఏడాది జరిపే ఇక్కడి ఆనవాయితీగా తెలిపారు. ప్రపంచ మానవాళికి శుభం కలగాలని గరుడ పతాకాన్ని ధ్వజస్తంభంపై ఆరోహణం గావించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెన్నహొబిలం ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ అశోక్ కుమార్, అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ,



రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, భక్తులు అర్జున్, కోనాపురం ఎర్రి స్వామి పాల్గొన్నారు.



## జిల్లాలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లు

**- పలు సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో తనిఖీలు**

**- రౌడీషీటర్లు, కేసుల్లో నిందితులు, అనుమానితుల ఇళ్లల్లో చెకింగులు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల , కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో మరియు పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం... గ్రామసభలు నిర్వహించి ఎన్నికల కౌంటింగు ప్రక్రియ మరియు ఆ తర్వాత కూడి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.

## వేరుశనగ కాయలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న రైతు లకు ప్రభుత్వం విత్తన వేరుశన కాయలను సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం మార్కెట్ యార్డ్ నందు రైతులకు పంపిణీ చేసి విత్తన వేరుశనగ కాయల నాణ్యతను ఆయన పరిశీలిం చారు. ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వేరు శనగ సాగు చేస్తారని, రైతులకు సబ్సిడీతో ఇక్కడ కాయలను పంపిణీ చేయడం జరుగు తోందన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలలో విత్తన వేరుశనగ కాయలు కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవాలని సూచిం చడం జరిగిందన్నారు. భూమి విస్తీర్ణం బట్టి రైతులకు మూడు బస్తాల వేరుశనగను అందిస్తున్నట్లు చెప్పారు. సబ్సిడీ పోను ప్రతి బస్తా 17 10లు నిర్ధారించడం జరిగిందని వివరిం చారు. రైతులు ప్రభుత్వం అందజేస్తున్న విత్తన వేరుశనగను సద్వని యోగం చేసుకోవాలని సూచించారు.

## కిడ్నీవ్యాధిగ్రస్తురాలికి వీల్ చైర్ వితరణ

కదిరి, మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని చవటి తండా కు చెందిన భూక్య దానిబాయి కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. ప్రస్తుతం వారానికి మూడు గపాలు డయాలసిస్ కోసం గ్రామంలో నుండి కదిరి కి వెళ్లాలని, ఆమె నడవలేని స్థితిని గుర్తించిన హార్ట్ టు హెల్ప్ సంస్థ అధ్య క్షు లు మూడే రవి నాయ క్ వీల్ చైర్ ను అందిం చారు. దీనితో బాధి తురాలికి కొంత ఊరట కలిగించేలా సౌకర్యం కల్పించారు. వీల్ చైర్ను అందించిన మూడే రవి నాయక్, ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి పురు షోత్తమ నాయక్, రమేష్ నాయక్ లకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# హత్య కేసులో ముద్దాయిల అరెస్టు..

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 19వ తేదిన సాయంత్రం గోరంట్ల మండలం కొత్త బోయన్నపల్లి గ్రానుసమీపాన గల కొడపు రము- బూదిలి రోడ్డు ప్రక్కలోని పెరుమాళ్ల పల్లి క్రాస్ వద్ద కొత్తచెరువు గ్రామానికి చెందిన సైపుల్ల, కుమార్, నలుగు రు వ్యక్తులు, గోరంట్ల మండలం, మల్లాపల్లి గ్రామ నివాసి అయిన కె అనిల్ కుమార్ యాదవ్ అను వ్యక్తిని ఇష్టానుసారంగ పిడుగుద్దులు గుద్ది కింద పడవేసి కాళ్ళుతో తన్ని, చేతులతో కొట్టి చంపి పారిపోయి నారని, అతని తండ్రి కోడిపల్లి నరసింహప్ప ఫిర్యాదు మేరకు గోరంట్ల పిఎస్ సిఆర్ నెంబరు 165/2023కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు. అందులో భాగం గా కొత్తచెరువు గ్రామం ధర్మవరం రోడ్డుకు చెందిన దూదేకుల సైపల్లా, జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న ముష్టూరి కుమార్, వడ్డివారి వీధికి చెందిన గొల్ల రఘునాథ్ యాదవ్, పల్లపు గణేష్ కుమార్, గొల్ల సాయినాథ్ యాదవ్, కమ్మలపాల్యం ఏరియా చింతకాయల హేమంత్ కుమార్ అందరూ స్నేహితులు. వీరందరూ కలసి మద్యం తాగడానికి ఈ నెల 19వ తేదిన ఉదయం కుమారుకి చెందిన ఎపి-02-బిఎస్-3627 కారులో, గోరంట్ల మండల సరిహద్దులో గల కర్నాటక రాష్ట్రం బాగేపల్లి తాలూక పెసలపర్తి గ్రామానికి వెళ్ళి అక్కడ వైన్ షాపులో మద్యం కొని, వైన్ షాపు సమీపములో గల చెట్ల కింద కూర్చుని మద్యం తాగుతుండగా, తరువాత కొద్దిసేప టికి కే. అనిల్ కుమార్ (చనిపోయిన వ్యక్తి) మరియు అతని స్నేహితులు నరసింహులు,



నరేష్ అక్కడి వెళ్ళి ముద్దాయిల సమీప ములో కూర్చుని మద్యం తాగుతుండగా, ముద్దాయిలు గట్టిగా కేకలు వేస్తూ వుండగ అనిల్ కుమార్ అతని, ముద్దాయిలతో ఎందుకు కేకలు వేస్తూ గలాటా చేస్తున్నారు ఇబ్బందిగా వుంది అని చెప్పగా, మీరు ఇక్కడ కూర్చోవద్దు ఇక్కడి నుండి వెళ్లిపొండి అని చెప్పగా, అనిల్ కుమార్ ముద్దాయి లతో ఇదేమైనా మీ నాన్న జాగన అని చెప్పగా, ముద్దాయిలు కోపముతో అనిల్ కుమార్ మరియు అతని స్నేహితులతో వాదులడినారని, ముద్దాయిలు మేమంతా కొత్తచెరువు రౌడీలమని ఈరోజు మీ అంతు చూస్తామని అనిల్ కుమార్ ని బెదిరించగా అనిల్ కుమార్ అతని స్నేహితుల కూడా మేము మీ అంతుచూస్తామని చెప్పి అక్కడి నుండి రెండు మోటార్ సైకల్లో బయలుదేరి వెళ్ళిపోయితుండగ, ముద్దాయిలు అందరు కారులో కూర్చోని, కారును ముద్దాయి కుమార్ డ్రైవింగ్ చేస్తూ అనిల్ కుమార్ అతని స్నేహితులను వారిని కారులో వెంబ డించి, మార్గమధ్యలో గోరంట్ల మండలం కొత్త బోయన్నపల్లి గ్రామసమీపాన గల కొడపురము-బూదిలి రోడ్డుప్రక్కలోని పెరుమాళ్లపల్లి క్రాస్ వద్ద కారుతో వారికి మోటార్ సైకల్ని అడ్డగించి, ముద్దాయిలు అందరూ అనిల్ మరియు అతని స్నేహితులతో గొడవ పెట్టుకుని, చంపాలనే ఉద్దేశముతో, చంపేయండిరా ఈనాకొడుకు లని అని గట్టిగా అరుస్తూ అనిల్ కుమార్ పై ఒక్కసారిగా విచక్షణ రహితంగా దాడిచేసి పిడిగుద్దులు గుద్ది, కిందపడవేసి కాళ్లతో తన్ని, చేతులతో కొట్టిచంపి, ప్రజలు రావడం గమనించి, ముద్దాయిలు వారి కారును అక్కడే వదిలేసి పారిపోవడం జరిగింది. మంగళవారం ఉదయం ముద్దా యిలు విఆర్ఓ ఓబులేసు వద్ద లోంగి పోవడం జరిగింది. విఆర్ఓ ముద్దాయిలను గోరంట్ల పోలీసు స్టేషన్ నందు పోలీసు వారివద్ద హాజరు పరిస్తే, గోరంట్ల ఇన్స్ స్పెక్టరు ఎం సుబ్బరాయుడు సదరు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది.

# ఉపాధి పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు చేరుకోవాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం, మేజర్ న్యూస్ :

ఉపాధి పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. మంగళవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సాధారణ ఎన్నికలు, ఉపాధి హామీ పనులు, తదితర అంశాలపై రిట ర్నింగ్ అధికారులు, ఉపాధి హామీ ఏపీవోలు, ఏపీడీలు, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు చేరుకోవాలన్నారు. లేబర్ బడ్జెట్ కు సంబంధించి లక్ష్యానికిగాను 79 శాతం లక్ష్యం పూర్తి చేయడం జరిగిందని, పూర్తిస్థాయిలో లక్ష్యం చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. లేబర్ బడ్జెట్ జనరేషన్ లో జిల్లాలోని కంబదూరు మండలం ముందంజలో ఉండగా, విడపనకల్ మండలం చివరి స్థానంలో ఉందని, ఇందులో పురోగతి తీసుకువచ్చేం దుకు అధికా రులు జాగ్రత్తగా పని చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాను ముం దంజలో నిలిపేందుకు ఏపీవోలు, ఏపీడీలు కష్టపడి పని చేయాల న్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలోనూ పనులు జరగాలని, ఏదైనా గ్రామపంచాయతీలో పని జరగకపోతే డ్వామా పీడీ మానిటర్ చేసి పనులు చేయించాలన్నారు. జిల్లాలోని 31 మండలాల ఏపీవోలు కూడా ఒకే స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. సెల్ఫ్ ఆఫ్ వర్క్స్, వాటర్ కన్జర్వేషన్ పనులు, డిసిల్టింగ్ పనులు, ప్లాంటేషన్ పనులు, డైలీ లేబర్ ఈ మస్టర్, అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్, తదితర పనుల్లో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని మండలాల్లోనూ



పురోగతి కనిపించాలన్నారు. అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్ పనులను గ్రౌండింగ్ చేయించాలని, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి పనుల కల్పనలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి పనుల కల్పనకు ఇది మంచి సీజన్ అని, పనుల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరా దన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పనుల్లో పురోగతి చూపించాలన్నారు. సాధారణ ఎన్నికలలో భాగంగా జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు రెండుసార్లు తనిఖీ చేయాలని, అందుకు సంబంధించిన ఫోటోగ్రాఫ్లను జడ్పి సీఈఓకి పంపించాలన్నారు. ఏదైనా పరిశీలనను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ కు సంబం ధించిన స్ట్రాంగ్ రూముల గురించి అభ్యర్థులకు తెలియజేయాలని, ఎక్కడ ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అభ్యర్థులకు ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఆన్ లైన్ ఫీజ్ ఫీజు చెల్లించండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్ష ఫీజును ఆన్లైన్ ద్వారా చెల్లించాలని నల్లచెరువు మండలం జడ్పీహెచ్ స్కూల్. హెచ్ఎం విజయలక్ష్మి. మంగళవారం. ప్రకటన తెలిపారు మండల పరిధిలోని విద్యార్థినీ ,విద్యార్థులకు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు రాసేందుకు ఫీజు చెల్లించడానికి ఈ నెల 23వ తేదీ వరకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వని యోగం చేసుకొని, 24వ తేదీ పరీక్షలు రాసేందుకు హాజరు కావాలని తెలిపారు.

# అత్యంత వైభవంగా మడుగుతేరు

**-భక్తులతో పోటెత్తిన ధర్మవరం**

**-రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ**

**-వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆలయ ఈవో వెంకటేశులు రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, అర్చకులు కోనేరాచార్యులు మకరంద బాబు భాను ప్రకాష్ చక్రధర్, భక్తాదులు, ఉభయ దాతల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఏడవ రోజు ఉదయం మడుగుతేరు (రథోత్సవం) పురస్కరించుకొని, గజవాహనముపై ఆశీనులు చేసి పురవీధుల ద్వారా తేరు బజారుకు చేరుకొని, రథోత్సవం పైకి ఆసీనులు చేశారు. మడుగుతేరుకు బండ్లపల్లి వంశస్థులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మరథోత్సవములు భక్తాదుల నడుమ అర్చకులు నిర్వహించారు. ఉభయ దాతలుగా పెనుచూరి అశ్వత్థ నారాయణ అండ్ సన్స్ వారు, రంగప్ప, సాయి రంగ, కృష్ణమూర్తి, డాక్టర్ సుమంత్, రమేష్, కార్తికేయ, బలరాం, రవితేజలు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అనంతరం రాత్రి 7 గంటలకు దూలో ఉత్సవం (గజ వాహనం) నిర్వహించి పట్టణ పురవీధులలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా కలవల పెద్ద నారాయణ శెట్టి అండ్ సన్స్ ,రామసుబ్బయ్య అండ్ సన్స్, కలవల గోపాల శెట్టి అండ్ సన్స్, కె వి చలపతి అండ్ సన్స్, ముకుంద అండ్ సన్స్, దివాకర్ అండ్ సన్స్, ప్రకాష్ అండ్ సన్స్ వారు వ్యవహరించారు. చెన్నకేశవడి గోవింద నామ స్మరణతో ధర్మవరం పులకరించింది. రథోత్సవం కమనీయంగా సాగింది. రథోత్సవాన్ని తిలకించడానికి ఇతర జిల్లాల నుండి కూడా భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ రథోత్సవ కార్యక్రమం ఆలయ ఈవో వెంకటేశులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు, ఉభయ దాతలు, భక్తాదులు, అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఈవో వెంకటేశ్వర్లు తదితరులు ఈ ఉత్సవానికి హాజరై రథాన్ని రాగి ప్రారంభించారు. పట్టణ ప్రముఖులు ఎమ్మెల్యేతో పాటు పూజలు నిర్వహించారు. ఈ రథోత్సవములో వేలాదిమంది భక్తాదులు పాల్గొని రథము వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, పట్టణ ప్రముఖులు తమదైన శైలిలో భక్తాదులకు మజ్జిగ, పానకము, చల్లటి నీళ్లు, చిత్రాన్నము, పాయసము అలాంటి వాటిని భక్తులకు పంపిణీ చేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సిఐలు, ఇతర జిల్లాల నుండి వచ్చిన సిఐలు ఎస్సైలు, రాష్ట్ర, కేంద్ర పోలీస్ బలగాలు కూడా సహాయ సహకారాలు అందించారు. అంతేకాకుండా ఈ రథోత్సవములో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షుడు పోరాల పుల్లయ్య శిష్య బృందం కళాకారులు సింగాని మేళం, పంచమా వాయిద్యం బృంద నాట్యంతో భక్తులను తన్మయత్వం చేశారు. తదుపరి రథోత్సవంలో పాల్గొన్న సత్య కుమార్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటమయ్య తదితర రాజకీయ నాయకులు పూజలు చేయించారు. రథోత్సవ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆలయ ఈవో వెంకటేశులు, రథోత్సవ కమిటీ అధ్యక్షుడు దాశెట్టి సుబ్రమణ్యం, సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఏపీ రైతు సంఘం జిల్లా సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భూ పోరాటయోధుడు సాగునీటి ప్రాజెక్టుల సాధకుడు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు ఆశయాలను కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం కార్యాలయంలో వారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ, జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాషలు మాట్లాడుతూ కొల్లి నాగేశ్వరరావు రైతులు రైతు కూలీల ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని చర్లపల్లి జమీందారు మిగులు భూములు పంచడంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు, దాసరి నాగభూషణ్ రావు తో కలిసి అనేక పోరాటాలు చేసి పేదలకు భూములు పంపిణీ చేసిన ఘనత వారికే దక్కిందని తెలిపారు. నూజివీడు ప్రాంతంలో జరిగిన అనేక భూ పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవహిస్తున్న నదులపై ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని వారు పరితపించడం జరిగిందని తెలిపారు.. మాన్సంటో కంపెనీ బిటి పత్తి విత్తనాల ధరలను విపరీతంగా పెంచి, రైతులను దోచుకుంటున్న సమయంలో ఆ కంపెనీపై వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసులు వేసి ధరలు తగ్గించి రైతులకు ప్రయోజనం చేకూర్చడం జరిగిందని తెలిపారు. రైతులు, రైతు కూలీల ప్రయోజనాల కోసం చివరిదాకా పోరాడి అసువులు బాసిన అమరులు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ మారుతి, నామాల నాగార్జున, రమణ, గుర్రం వెంకటస్వామి, జంగమన్న పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలు అందించడం సంతృప్తికరంగా ఉంటుంది

**- శ్రీ సత్య సాయి సేవ సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదలకు వైద్య సేవలను అందించడంలో ఎంతో సంతృప్తికరంగా ఉంటుందని శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మడుగు తేరు రథోత్సవ నువ్వు పురస్కరించుకొని శ్రీ సత్య సాయి భజన మందిరంలో శ్రీ సత్య సాయి పాజిటివ్ కేర్ సెంటర్ పుట్టపర్తి వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో క్యాన్సరు పక్షవాతము దీర్ఘకాలిక తిట్టి సంబంధిత రోగములకు నివారణ చికిత్సలతో పాటు ఆరోగ్య సూత్రాలను కూడా వివరించడం జరిగిందన్నారు. 25 మందికి వైద్య చికిత్స చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నామా ప్రసాద్, పరంధామయ్య, రామకృష్ణ, మహిళా సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి భజన మండలి వారి ఆధ్వర్యంలో రథోత్సవముని పురస్కరించుకొని చలివేంద్రం తో పాటు మజ్జిగ, పానకము, చల్లటి నీళ్లను, సేవాదళ్ సభ్యులు భక్తాదులకు సేవలను అందించారు. పుట్టపర్తి బాబా ఆశీస్సులతో, దాతల సహాయ సహకారాలతో, ప్రతివారం ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## టిడిపి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ



**ధర్మవరం మేజర్ న్యూస్.** చెన్నకేశవస్వామి రథోత్సవాన్ని (తేరు) దృష్టిలో ఉంచుకొని భక్తులకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రతోక్షవానికి వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని టీడీపి ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతి ఏడాది మజ్జిగ తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కూడా పంపిణీ కార్యక్రమం చేపట్టామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గోపాలకృష్ణ, 25వార్డు టిడిపి ఇన్చార్జి భీమనేని ప్రసాద్ నాయుడు, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు ఆలయ కమిటీ, భక్తాదుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, భక్తాదులు నడుమ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అర్చనలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి అలంకరణలో వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం స్వామి వారిని పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తాదులు, ఆలయ కమిటీ, దాతలు పాల్గొన్నారు.

## మరకత నందిని దర్శించుకున్న భక్తాదులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణి వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో మరకత నంది విగ్రహాన్ని వందలాదిమంది భక్తాదులు దర్శించుకున్నారు. రథోత్సవ సందర్భంగా ఈ దర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆలయ ఈవో వెంకటేశులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా గురువులు సాయి శర్మ దబ్బుతులు మాట్లాడుతూ వెన్న గౌడ క్వారీష్ వంశస్థులు ఈ మరకత నందిని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దర్శనార్థం ఉంచడం జరిగిందని. త్వరలో అనంతపురం జిల్లా గుత్తి లో కామాక్షి దేవాలయంలో ప్రతిష్టించనున్నారని తెలిపారు. అప్పట్లో ఈ మరకత నందికి 11 రకాల నోట్లు వేసి ఐదుసార్లు దర్శనం చేసుకున్న వారందరికీ కూడా జీవితంలో సుఖశాంతులు కలిగాయని తెలిపారు. నేటికీ అది సాంప్రదాయ పద్ధతిలో వస్తుందని తెలిపారు. ఇప్పటికీ మరకత నందిని బసవ బసప్ప బసవరాజు అని పేర్లతో పిలవబడం జరుగుతోందని తెలిపారు. ఈ మరకత నంది దర్శించేందుకు ఏర్పాటుచేసిన ఆలయ ఈవోకు రథోత్సవ కమిటీ వారికి భక్తాదులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దాడి కేసులో ముగ్గురు అరెస్టు

**ధర్మవరం మేజర్ న్యూస్** మండలంలోని ఓబుల నాయునీ పల్లి గ్రామంలో టిడిపి నాయకులపై దాడి చేసిన కేసులో వైసీపీకి చెందిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు రూరల్ ఎస్సై నరేంద్ర తెలిపారు. సార్వత్రిక ఎన్నిక అనంతరం మరుసటి రోజు ఓబుల నాయునిపల్లి గ్రామంలో టిడిపి తరపున ఏజెంట్గా కూర్చున్న లింగమయ్య పై అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంగతి తెలిసిందే. వీరిలో ఏడు మందిపై కేసు నమోదు చేయగా అందులో శ్రీనివాసులు సోమశేఖర్ అనంతరాయుడు లను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు రూరల్ ఎస్సై నరేంద్ర తెలిపారు. మిగిలిన వారికోసం గాలింపు శరణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షులు రావల చెరువు సురేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. తొలుత రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశానికి పితామహుడు అని, 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి కావడం, శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు చేసిన మానవ బాంబు దాడిలో మృతి చెందడం బాధాకరమని తెలిపారు. అందుకే మే 21న జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం గా నిర్వహించడం కూడా జరుగుతోందని తెలిపారు. రాజీవ్ గాంధీ కలలు, దృష్టి, ఆయన నిబద్ధత, భారతదేశాన్ని ప్రపంచ నాయకుడుగా మార్చడం జరిగిందని తెలిపారు. సాంకేతిక టెలికాం వికేంద్రీకరణ పై అతని విప్లవాత్మక ఆలోచనలు భారతదేశంలో చిత్రాన్ని మార్చాయని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనాల కొరకు ఎన్ఎస్యుఐ ఎల్లప్పుడూ ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండారు చైతన్య, నాయకులు నరేష్, రామాంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి జగన్ సీఎం కావాలని ప్రత్యేక ప్రార్థనలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైఎస్ ఆర్సీపీ అధికారంలోకి రావాలని జననేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారీ ముఖ్య మంత్రి అవ్వా లని కదిరి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎ స్ మగ్బుల్ అహ్మద్ ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేయాలని వైఎస్సార్సీపీ యువ నాయకులు రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసా గిస్తూ 5 ఏళ్ల పాలనలో ప్రజల గుండెల్లో చెరగ ని ముద్ర వేసుకు న్నారని, తండ్రి పాలన కంటే రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిం చారని, మాట తిప్పను.. మడమ తిప్పను.. అన్న మాటకు కట్టుబడి. కుల, మత, వర్గ, పార్టీ ల భేదాలు లేకుండా సమన్యాయం చేస్తూ సంక్షేమాన్ని అందించిన వైఎస్ఆర్సీపీ పాలన కోసం ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారని మల్లి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ముఖ్య మంత్రి గా ప్రమాణ స్వీకారం చేయబో తున్నారని ఆశా భావం వ్యక్తం చేశారు. జేసిఎస్ మండల కన్వీనర్ సమీవుల్లా, వక్ఫ్ బోర్డు డైరక్టర్ ఖలందర్, యువ నాయకులు ఖలంధర్, దిలీప్ లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అలజడులకు పాల్పడితే ఉపేక్షించం : ఎస్సై



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం లోని గ్రామా లలో అలజడలకు పాల్ప డినా, ప్రోత్స హించిన అలాం టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై మక్బూల్ బాషా హెచ్చరించారు. మం గళవారం మండల పరిధి లోని మలకవారిపల్లి ఎగువ తాండ, దిగువ తాండ, తుమ్మల తదితర గ్రామాలలో ఆమడగూరు, ఓడి చెరువు, నల్లమాడ ఎస్ఐలు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మక్బూల్ భాష మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు మండలం లోని సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు గట్టి నిఘా ఉంచడమే కాకుండా ఆయా గ్రామాలలో అలజడలతోపాటు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పైన కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్సై మక్బూల్ బాషా హెచ్చరించారు. అలాగే కర్ణాటక మద్యం, గుట్కా తదితర మాదకద్ర వ్యాలను విక్రయిస్తే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. మొలక వారిపల్లి ఎగువ తండాలో ద్విచక్ర వాహనాలకు ఎలాంటి పత్రాలు లేని రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని అనంతరం పత్రాలు సమర్పించిన తర్వాత ద్విచక్ర వాహనాలను తిరిగి సంబంధిత యజమానులు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలపై పోలీసులు పర్య వేక్షణలో ఆ గ్రామాలు ఉంటాయన్నారు. ఆయా గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు, నేరుగా ఎస్ఐకు తెలుపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమడగూరు, ఓడి చెరువు, నల్లమాడ ఎస్సైలతో పాటు, ఏ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వేరుశనగ విత్తనం కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి : ఏఓ

బుక్కపట్నం మేజర్ న్యూస : బుక్కపట్నం మండలం లోని రైతు భరోసా కేంద్రాలలో ప్రభుత్వం సబ్సిడీ పై అందించు వేరుశెనగ కాయలకు రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయి. కావున వేరుశెనగ సాగు చేసే రైతులు సబ్సిడీ వేరుశెనగ కాయలు పొందుటకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని. రిజిస్ట్రేషన్ చేసిన రైతులకు ఈ నెల 29-5-24 వ తేదీన 40% సబ్సిడీ పై వేరుశెనగ కాయలు డిస్ట్రిబ్యూషన్ చేయడం రైతు భరోసా



కేంద్రాల ద్వారా జరుగుతుందని తెలియ జేస్తున్నాము. రైతులకు అర్థ ఎకరా భూమి ఉంటే ఒక బస్తా, 0.51 సెంట్ల నుండి ఎకరా భూమి ఉంటే రెండు బస్తాలు, 1.01 సెంటు ఆపై మూడు బస్తాలు 40% సబ్సిడీ పై ఇవ్వడం జరుగుతుంది. ఈ వేరుశెనగ రిజిస్ట్రేషన్ , డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమము పూర్తిగా బయోమెట్రిక్ పద్ధతి లో జరుగును కాబట్టి మండలం లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ బాబు తెలియజేశారు.

# కురుమామిడిలో కార్డెన్ సెర్చ్..

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కురు మామిడి గ్రామం నందు మంగళవారం ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఎస్సై కృష్ణవేణి ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు లో భాగంగా ఎస్ఐ కృష్ణవేణి సిబ్బందితో పాటుగా కురుమామి డి గ్రామంలో అనుమా నిత ప్రదేశాల్లో తనిఖీ లు చేపట్టారు. అనం తరం స్థానిక గ్రామ స్తులతో సాధారణ సమావేశం ఏర్పాటు చేసి 30 పోలీస్ యాక్ట్ ఎన్నికల కోడ్ అమ ల్లోనే ఉన్నదన్నారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు పూర్తి స్థాయిలో ఎన్నికల కోడ్ కూడా అమలులో ఉంటుందని, ఎటు వంటి అసాంఘిక కార్య క్రమాలు, ఇతరులను రెచ్చగొట్టే విధంగా చర్యలకు పాల్పడిన ట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. జూన్ 4 తేదీ ఎన్నికల కౌంటిం గ్ ప్రక్రియ ముగిసేంత వరకు ఎటువంటి హింసాత్మక ఘటన లకు పాల్పడకుండా ఉండాలని సమావే శంలో ఎస్సై కృష్ణవేణి గ్రామస్తులకు



అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రామ య్య , శ్రీన, భాస్కర్ ,సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా నిలిచిన కందికుంట

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటా రుపల్లి గ్రామం నందు ఇటీవల మరణించిన టువంటి పీరాసాబ్ కుటుంబ సభ్యులను, అదేవిధంగా బూత్ కన్వీనర్ శ్రీనివాసులకు చెందిన 35 గొర్రెలు అనుమానాస్పదంగా మృతి చెందడంతో బాధితులను మంగళ వారం కదిరి టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పరామ ర్శించారు. ఈ సందర్భంగా పీరాసాబ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎల్లవే ళలా వారి కుటుం బానికి అండగా ఉంటా నని భరోసా కల్పిం చారు. అనంతరం బూత్ కన్వీనర్ శ్రీనివాసులుకు చెందినటువంటి 35 గొర్రెలు అనుమానా స్పదంగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి, పెద్ద ఎత్తున నష్టం వాటిల్లడంతో 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి, బాధితులకు బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగో పాల్ రెడ్డి, దాసిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, మహమ్మద్ జహీర్,



ముబారక్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లగూర్లపల్లిలో నూతన మోటారు, పైపులు ఏర్పాటు



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీ లోని చిల్లగూర్లపల్లి గ్రామం లో మోటారు, స్టార్టర్ మరమ్మతుకు నోచు కున్నాయి. దీనితో ప్రజ లు సర్పంచ్ రామావత్ భారతి చాంప్లా నాయ క్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన సర్పంచ్ కొత్త బోరు మోటారు, స్టాటరు, పైపులు ఏర్పాటు చేశారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారమైందని గ్రామస్తులు పేర్కొన్నారు. సమస్య పై తక్షణం స్పందించి నూతన బోరు మోటారు ఏర్పాటు చేయించిన సర్పంచ్ రామావత్ భారతి చాంప్లానాయక్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## నేటి నుండి మలక పౌర్ణమి వేడుకలు

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని మల్ల మీదపల్లి పంచాయతీ నందు గల కోటూరు గ్రామంలో వెలసినటు వంటి చింతమాను గంగమ్మ ఆలయం నందు బుధ, గురు వారాలు (2 రోజులు) పాటు మలక పౌర్ణమి వేడుకలు నిర్వహించ నున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంద ర్భంగా మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలను సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించు కుంటారు. అదే విధంగా మొక్కుబ డులు ఉన్న భక్తులు ఎడ్లబండ్లను ప్రత్యే కంగా అలంకరించి గుడి చుట్టూ ప్రదక్ష ణగా తిప్పుతూ మొక్కులు తీర్చుకుం టారు. మలక పౌర్ణమి వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు తలెత్తకుండా ఎస్సై కృష్ణవేణి ఆధ్వ ర్యంలో బందోబస్తు నిర్వహించనున్నారు.

## మండలానికి 7315 క్వింటాళ్ల వేరుశనగ కేటాయింపు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు చేసే రైతాంగ అవసరాల నిమిత్తం ప్రభుత్వం సబ్సిడీ ధరపై పంపిణీ చేయడానికి 7315 క్వింటాల వేరుశనగా మంజూరు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీ నరసింహ తెలిపారు. 40 శాతం సబ్సిడీపై రైతుకు వేరుశనగ విత్త నాలు పంపిణీ చేయ నున్నట్లు ఆయన తెలి పారు. సబ్సిడీ అనం తరం 30 కేజీల బస్తా ధర 1710లు చెల్లించా లన్నారు. ఎకరా కన్నా తక్కువ భూమి ఉన్న రైతులకు ఒక బస్తా , ఎకరా ఉన్న రైతులకు రెండు బస్తాలు, ఆపై ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు మూ డు బస్తాలు విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుం దని తెలిపారు. వీటితో పాటు కంది పెసర జీలుగు విత్తనాలు సబ్సిడీపై అందిస్తా మన్నారు. ఈనెల 29 తేదీ పైన సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం : ఎస్సై సురేష్ బాబు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెట్రోల్ బంకులలో ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం పెట్రోల్, డీజిల్ లను బంకులలో విడివిడిగా బాటిళ్లలో ఇవ్వటం నిషేధమని అలా ఎవరైనా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని మంగళవారం బుక్కపట్నం పరిదిలో ఉన్న అన్ని పెట్రోల్ బంకుల యజమానులకు బుక్కపట్నం ఎస్సై సురేష్ బాబు మరియు ఏ ఎస్ ఐ రమణ సిబ్బందికి సూచనలు చేశారు. పెట్రోల్ బంక్ వద్ద ఫ్లెక్సీల రూపంలో నియమా వాళ్ళని ఏర్పాటు చేయించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలని, ఎవరైనా ఎన్నికల కమిషన్ నియమా వాళ్ళని అతిక్రమిస్తే , పెట్రోల్ బంకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ప్రాకారోత్సవం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు త్రయోదశి మంగళవారం వేకువ జామునే స్వామివారి మూలమూర్తికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు ఆచరించి స్వామివారిని భాజా భజంత్రీలు నడుమ ఆలయము చుట్టూ ప్రదర్శనలు జరిపారు. తదనంతరం నరసింహస్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం లో కొలువు తీర్చారు. స్వామివారి ప్రాకారోత్సవానికి ఉభయ దాతలుగా పెద్ద ముష్టూర్ గ్రామానికి చెందిన పెద్ద ఓబన్న, చిన్న ఓబన్న, పెన్నహోబిలం మాజీ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుండ్రాయప్ప, వన్నూరప్ప, జయమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, సమస్త భక్త జనం పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీల కష్టాలు తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత

- పొలానికి వెళుతూ దారి మధ్యలో ఉపాధి కూలీలతో సమావేశం
- కూలి గిట్టుబాటు కాలేదని మహిళల ఆవేదన
- ఫీల్డ్ అసిస్టెంట్ సరిగా పనులు చూపలేదన్న కూలీలు
- అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామన్న పరిటాల సునీత

రామగిరి మేజర్ న్యూస్ : ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామం నుంచి ఆమె తన పొలానికి వెళ్తున్న సమయంలో దారి మధ్యలో ఉపాధి హామీ కూలీలు పని చేయడాన్ని గమనించారు. వెంటనే అక్కడ ఆపి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కష్టనష్టాలపై చాలాసేపు మాట్లాడారు. అక్కడ కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రతిరోజు తమకు పనులు కల్పించడం లేదని కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదని వారు సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె మాట్లాడుతూ మరో 15 రోజుల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఖచ్చితంగా ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించడమే కాకుండా కూలీ కూడా గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



# అనంతపూర్ క్రికెట్ లీగ్ సీజన్ 2 విజేతగా అనంత రైజింగ్ స్టార్స్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంత క్రీడా గ్రామం వేదికగా ఎంతో ఆసక్తికరంగా సాగిన అనంతపూర్ క్రికెట్ లీగ్ సీజన్ 2 విజేతగా అనంత రైజింగ్ స్టార్స్ జట్టు నిలిచింది. మంగళవారం మధ్యాహ్నం స్థానిక అనంత క్రీడా గ్రామం గ్రౌండ్ బిలో జరిగిన మ్యాచ్లో ఇండియన్ సిక్సర్స్ జట్టుపై టాస్ గెలిచిన అనంత రైసింగ్ స్టార్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 132 పరుగులు చేసింది. జట్టులో ప్రశాంత్ 58, నీలేంద్ర 23 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ఇండియన్ సిక్సర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసి 19 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. జట్టులో కేహెచ్ వీరారెడ్డి 35, ప్రవీణ్ కుమార్ రెడ్డి 22 పరుగులు చేశారు. బెస్ట్ బ్యాట్స్మెన్ ఆరెంజ్ క్యాప్ యోగానంద (239 పరుగులు), బెస్ట్ బౌలర్ ప్రపుల్ క్యాప్ హరి శంకర్ రెడ్డి (13 వికెట్లు ) రూ. 15 వేలు చొప్పున, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రాజు కుల్లాయప్ప 164 పరుగులు 9 వికెట్లు నాలుగు క్యాచ్లు తీసుకున్నందుకు రూ. 30,000 నగదు అవార్డులుగా రాయలసీమ కింగ్స్ యాజమాన్యం అందజేసినట్లు ఎడిసిఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.





# వైభవంగా కుర్ల పల్లయ్యస్వామి ఊరేగింపు



రాప్తాడు: మండల కేంద్రంలో మంగళవారం ధర్మపురి గ్రామంలో వెలసిన ధర్మపురి కుర్లపల్లయ్య స్వామిని కురుబ కులానికి చెందిన పామాల వంశస్థులు వైభవంగా ఊరేగించారు. రాప్తాడుకు చెందిన పామాల కొండప్ప, విజయలక్ష్మి దంపతుల గృహప్రవేశ మహోత్సవానికి తమ ఇంటి ఇలవేల్పు అయిన కుర్లపల్లయ్య స్వామిని శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం మండలంలోని ధర్మపురి గ్రామం నుంచి రాప్తాడుకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రంతా భక్తిశ్రద్ధలతో స్వామిని ఊరేగించారు. మళ్లీ బుధవారం సాయంత్రం కూడా పత్తి సద్దులతో గ్రామంలో ఊరేగించారు. బత్తుల టెంకాయలు కొట్టి మొక్కలను తీర్చుకున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం టౌన్,
రాయదుర్గం రూరల్, పుట్టపర్తి రూరల్,
కొత్త చెరువు

## గొడవలకు దూరంగా ఉంటూ
# ప్రశాంతంగా జీవించండి

**- అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ విజ్ఞప్తి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో అనంతపురంలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో కొనసాగిన కవాతు నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే ఆయా స్థానిక పోలీసుల దృష్టికి తీసికెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికలు ముగిశాయి... త్వరలోనే కౌంటింగు ప్రక్రియ జరుగనుంది. ఈనేపథ్యంలో ఎవరూ గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచనలు ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించి పోలీసులతో సహకరించాలి

**ఫ్లాగ్ మార్చ్ కొనసాగిన ప్రాంతాలు :**

జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుండీ ప్రారంభమై సుభాష్ రోడ్డు, సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ సర్కిల్, బసవన్నకట్ట, గాంధీబజార్, తాడిపత్రి బస్టాండు, తిలక్ రోడ్డు, శ్రీకంఠం సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఆర్ట్స్ కళాశాల వరకు ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, నగర సి.ఐలు రెడ్డెప్ప, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డి, నగర పోలీసు సిబ్బంది, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు, తదితరులు పాల్గొన్నారు.



# పోరాట యోధుడు కొల్లి నాగేశ్వరరావు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గోదావరి, కృష్ణా నదీ జలాలు సముద్ర పాలు కాకుండా సాగునీటిగా ఉపయోగించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉద్యమ కారుణిగా చిరస్థాయిగా నిలచి వుండే వారిలో కొల్లి నాగేశ్వరరావు అని అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి సి. జాఫర్ కొనియాడారు. మంగళవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. చెన్నప్ప అధ్యక్షతన అఖిల భారత రైతు సంఘం మాజీ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు 4వ వర్ధంతి సిపిఐ కార్యాలయంలో జరిగిన సంతాప సభకు జాఫర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కొల్లి నాగేశ్వరరావు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి మిగులు భూములను పేదలకు పంచాడని కొనియాడారు.

రైతు కూలీల ప్రయోజనాల కోసం కొల్లి నాగేశ్వరరావు అలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. చల్లపల్లి జమిందార్ మిగులు భూములు పంచడంలో కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు, దాసరి నాగభూషణ రావు తో కలిసి అనేక పోరాటాలు చేసి పేదలకు భూములు పంపిణీ చేశారన్నారు. నూజివీడు ప్రాంతంలో జరిగిన అనేక భూపోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవహిస్తున్న నదులపై ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని పరితపించారు. సాగునీటి ప్రాజెక్టులపై జలదర్శిని పుస్తకాన్ని రచించి ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఈ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కొల్లి నాగేశ్వరరావు రచించిన జలదర్శిని పుస్తకాన్ని ఆవిష్కరణ చేసి దాని విశిష్టతని కొనియాడారు. మాన్సాంటో కంపెనీ బిటి పత్తి విత్తనాల ధరలు విపరీతంగా పెంచి రైతులను దోచుకుంటున్న సందర్భంలో మాన్సాంటో కంపెనీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసు వేసిధరలు తగ్గించి రైతులకు ప్రయోజనం చేకూర్చారని జాఫర్ గుర్తు చేశారు. కొల్లి నాగేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా అఖిల భారత రైతు అధ్యక్షులుగా అనేక బాధ్యతలు నిర్వహించి రైతులు, రైతు కూలీల ప్రయోజనాల కోసం చివరిదాకా పోరాడి అసువులు బాసిన అమరుడని కొనియాడారు,అయన అశయాలను ముందుకు తీసుకెళ్ళాలని రైతుసంఘము నాయకులకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బి రామకృష్ణ, టీ.నారాయణస్వామి,జిల్లా వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి,జిల్లాకౌలు రైతు సంఘము ప్రధానకార్యదర్శి నీళ్ళపాల రామక్రిష్ణ, జిల్లా రైతు సంఘం నాయకులు నాగేష్, వెంకట్రాముడు, మధు యాదవ్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లీపిరా,సిపిఐ నాయకులు ఇమామ్, చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ మెంబర్ చేనేత మధు ,జిల్లా రైతు సంఘం నాయకులు వెంకట్ రాముడు, చంద్రశేఖర్ ,వెంకటరెడ్డి, శీన, ఆదినారాయణ, రామాంజనేయులు,చిన్న వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా పోలీసుల పటిష్ట చర్యలు

- సమస్యలు సృష్టించే అవకాశమున్న 381 మందిపై బౌండోవర్లు చేయించిన పోలీసులు
- జిల్లాలోని ఐదు పోలీసు స్టేషన్ల పరిధుల్లో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ లు
- జిల్లాలో చురుకుగా ఉన్న 136 మంది రౌడీషీటర్లు, కిరాయి హంతకులు, ట్రబుల్ మాంగర్స్ కు కౌన్సెలింగ్
- జిల్లాలో వివిధ ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు - జిల్లా ఎస్పీ గౌతమిశాలి





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా పోలీసుల పటిష్ట చర్యలు చేపట్టారు. సమస్యలు సృష్టించే అవకాశమున్న 381 మందిపై బౌండోవర్లు చేయించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండీ నిన్నటి వరకు జిల్లాలో 6,289 మందిని బౌండోవర్ చేయించి ప్రశాంతంగా జీవించాలని సూచించారు. కౌంటింగు ప్రక్రియ, ఆ తర్వాత కూడా ఎలాంటి హింసా ఘటనలకు పాల్పడకుండా ముందస్తు చర్యలులో భాగంగా బౌండోవర్ కేసులు నమోదు చేశారు. అనంతపురం ఒన్ టౌన్, టూటౌన్ , త్రీటౌన్ మరియు తాడిపత్రి పట్టణం, నార్పల పోలీసు స్టేషన్ల పరిధుల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలచే ఆయా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ లు ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించారు. జిల్లాలో చురుకుగా ఉన్న 136 మంది రౌడీషీటర్లు, కిరాయి హంతకులు, ట్రబుల్ మాంగర్స్ కు కౌన్సెలింగ్ నిర్వహించీ హెచ్చరికలు జారీ చేశారు. పాత నేర పంథాకు స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని సూచనలు చేశారు.

లేదంటే చట్టం గట్టిగా పనిచేస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. హద్దు దాటి అల్లర్లు, అలజడులకు పాల్పడినా... చెడునడ తతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా... నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేంక్షించబోమని హెచ్చరించారు. అదేవిధంగా... జిల్లాలోని బెళుగుప్ప, పాతకొత్త చెర్వు ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల మరియు కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో , పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అల్లర్లు, గొడవల జోలికె ళ్లకుండా ప్రశాంతంగా మెలగాలని... లేదం టే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని ఆయా పోలీసులు సూచించారు.